క్లుప్తంగా

పీసీసీ అధ్యక్షుడిని కలిసిన నాయకులు



కల్వకుర్తిరూరల్: పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌ను శనివారం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకుడు శనివారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి అనీల్‌గౌడ్ ఆధ్వర్యంలో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వంశీగౌడ్, యాదయ్య, దశరథం, లింగంగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

స్థల పరిశీలన

కోడేరు: మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మోడల్ హౌస్ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి నాగర్‌కర్నూల్ జిల్లా హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ సంగప్ప శనివారం స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో అన్ని గ్రామాల ప్రజలు మోడల్ హౌసింగ్ ఇళ్ల ప్రకారం ఇల్లు నిర్మించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రావణ్‌కుమార్, హౌసింగ్ ఏఈ రాజవర్ధన్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

చెంచులకు దుప్పట్ల పంపిణీ

లింగాల: మండలంలోని అంబట్‌పల్లిలో శనివారం జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌రాథోడ్ ఆధ్వర్యంలో చెంచులకు దుప్పట్ల పంపిణీ నిర్వహించారు. కార్యక్రమంలో సింగిల్ మాజీ చైర్మన్ కొండల్‌రావు, రాజునాయక్, అచ్యుతారెడ్డి, మాజీ ఎంపీటీసీ లింగస్వామి, వెంకటస్వామి, జగదీష్, వెంకట్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

చెరువుకట్టపై కంపచెట్ల తొలగింపు



పెద్దకొత్తపల్లి: వెనచర్ల పెద్ద చెరువుకట్టపై ఉన్న కంపచెట్లను మాజీ ఎంపీపీ సూర్యప్రతాప్‌గౌడ్ సొంత ఖర్చుతో జేసీబీ ద్వారా తొలగించారు. కంపచెట్ల కారణంగా చెరువు కట్ట రంధ్రాలు ఏర్పడి చెరువులోని నీరంతా లీకేజీ అవుతోంది. దీంతో ప్రమాదం నుంచి కట్టను రక్షించేందుకు కట్టపై ఉన్న చెట్లను మాజీ ఎంపీపీ తొలగింపజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, రైతులు ఆయనను అభినందించారు. కార్యక్రమంలో రవికుమార్, భాస్కర్‌రెడ్డి, పర్వతాలు, రాముడు, రాంప్రసాద్, శంకర్ పాల్గొన్నారు.

కల్వకోల్‌ను మండలం చేయాలని వినతి



పెద్దకొత్తపల్లి: మండలంలో కల్వకోల్ గ్రామాన్ని కొత్త మండలంగా ఏర్పాటు చేయాలని కోరుతూ శనివారం కొల్లాపూర్ ఆర్డీఓ కార్యాలయంలో ఏఓ భరత్‌కు గ్రామస్తులు వినతిపత్రం ఇచారు. పది గ్రామపంచాయతీలలో చేసిన తీర్మాణాల కాపీలను అందజేశారు. మండలంగా ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రాముయాదవ్, గిరిప్రసాద్, పవన్‌యాదవ్, వెంకటేష్ పాల్గొన్నారు.

క్షయ వ్యాధి నివారణే లక్ష్యం

దోమలపెంట: క్షయ వ్యాధి నివారణే లక్ష్యంగా పనిచేస్తున్నామని మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు జ్యోతి, శశికళ అన్నారు. శనివారం జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా దోమలపెంట ప్రాంతంలోని గోవిందరాజులునగర్‌లో 20 మంది నుంచి రక్త నమూనాలను సేకరించారు. మాసమ్మ, సరోజ, పద్మజ, అజయ్, సమీర, నీల పాల్గొన్నారు.

అంబులెన్స్‌లో వసతులు కల్పించాలి

వీపనగండ్ల: మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు శనివారం జిల్లా కేంద్రం నుంచి కేటాయించిన అంబులెన్స్‌లో అన్ని వసతులను కల్పించాలని మండల ప్రజలు కోరుతున్నారు. గతంలో ఆస్పత్రి ఆవరణలో ఉన్న అంబులెన్స్‌కు రోగులే డీజిల్ పోసుకొని వెళ్తే పరిస్థితి ఉండేది. వీపనగండ్ల కమ్యూనిటీ సెంటర్‌కు కేటాయించి, ఆ తర్వాత చిన్నంబావి, శ్రీరంగాపురం మండలాలకు కొత్త అంబులెన్స్‌లు పంపిన అధికారులు వీపనగండ్లకు మాత్రం పంపలేదు. ఈ విషయమై మండలంలోని ప్రజాప్రతినిధులు, ప్రజలు తమకు అంబులెన్స్ వాహనాన్ని కేటాయించాలని కోరగా, జిల్లా కేంద్రంలో ఉన్న పాత వాహనాన్ని రిపేర్ చేయించి వీపనగండ్లకు పంపించారు. పంపించిన వాహనంలో అయిన అన్ని వసతులు ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

కొనసాగుతున్న హమాలీల సమ్మె



నాగర్‌కర్నూల్‌లో మాట్లాడుతున్న తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి శంకర్‌నాయక్

నాగర్‌కర్నూల్‌రూరల్: హమాలీలకు ప్రభుత్వం పెంచిన ఎగుమతి, దిగుమతి రేట్లను వెంటనే పెంచాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి శంకర్‌నాయక్ డిమాండ్ చేశారు. హమాలీ సంఘం నాయకులు నిర్వహిస్తున్న సమ్మెకు ఆయన మద్దతు ప్రకటించి మాట్లాడారు. ఎస్‌డబ్ల్యూఎఫ్ రిన్యూవల్ కార్యదర్శి వెంకటయ్య, జిల్లా సహాయ కార్యదర్శి మల్లేష్, మహిళా సంఘం అధ్యక్షురాలు నిర్మల, హమాలీ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు చంద్రయ్య, జంగయ్య, నాయకులు రాములు, బక్కయ్య, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

కల్వకుర్తిరూరల్: పట్టణంలోని సివిల్ సప్లయ్ గోదాం ఎదుట హమాలీలు చేపట్టిన సమ్మె శనివారం 4వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా హమాలీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు బాలయ్య మాట్లాడుతూ గత సంవత్సరం ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు హమాలీలకు కూలి పెంచాలన్నారు. అలవెన్స్‌లు చెల్లించాలని డిమాండ్ చేశారు. న్యాయమైన సమస్యలు పరిష్కరించేవరకు సమ్మె విరమించమని హెచ్చరించారు. కార్యక్రమంలో యాదయ్య, జంగయ్య, కృష్ణ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

జీఓను అమలు చేయాలి

పెద్దకొత్తపల్లి: సివిల్ సప్లయ్ గోదాంలో పనిచేస్తున్న హమాలీలకు పెంచిన రేట్ల జీఓను వెంటనే అమలు చేయాలని కోరుతూ చేపట్టిన సమ్మె శనివారం కొనసాగింది. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు ఈశ్వర్ మాట్లాడుతూ ప్రతి ఏడాది హమాలీలకు వచ్చే బోనస్ రూ.6500 నుంచి రూ.7500 లకు పెంచాలని హమాలీలు డిమాండ్ చేశారు. హమాలీలు రాములు, ఎల్లస్వామి, ఈశ్వర్, లక్ష్మయ్య, బొక్కలయ్య, చెన్నయ్య, రాముడు పాల్గొన్నారు.



కల్వకుర్తి సమ్మెలో పాల్గొన్న హమాలీలు



పెద్దకొత్తపల్లిలో నిరసన తెలుపుతున్న హమాలీలు

భక్తిశ్రద్ధలతో ధనుర్మాస పూజలు

కల్వకుర్తిరూరల్: పట్టణంలోని వేంకటేశ్వరస్వామి దేవాలయంలో శనివారం భక్తిశ్రద్ధలతో ధనుర్మాస పూజలు నిర్వహించారు. భక్తులు అధికసంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. మహిళలు గోదాదేవికి పూజలు చేసి వెన్నె చిలికే కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వెన్నను భక్తులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కల్వ మనోహర్, తదితరులు ఉన్నారు.

బిజినేపల్లి: మండలంలోని పాలెం వేంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాస పూజలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. శనివారం 20 రోజులుగా ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు, సేవలు నిర్వహించారు. సుప్రభాత సేవ, తిరుప్పావై సేవాకాలం, గోదా అమ్మవారికి కుంకుమార్చన పూజలతో దేదీప్యమానంగా నిర్వహిస్తున్నారు. తీర్థ ప్రసాదాలు అందజేశారు.



కల్వకుర్తి వేంకటేశ్వరస్వామి దేవాలయంలో పూజల్లో పాల్గొన్న మహిళలు

ఘనంగా అంధుల దినోత్సవం



కొల్లాపూర్: రాష్ట్ర ప్రభుత్వం అంధులకు చేయూతనిస్తోందని టీపీసీసీ నాయకులు రంగినేని జగదీశ్వరుడు పేర్కొన్నారు. ప్రపంచ అంధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం పట్టణంలోని విశ్వశాంతి వృద్ధాశ్రమంలో అంధులను సన్మానించి పండ్లు, బ్రెడ్లు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంధుల పట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించాలని కోరారు. వారికి ఉద్యోగ రంగాల్లో ప్రాధాన్యం ఇవ్వాలని, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని, అంత్యోదయ రేషన్‌కార్డులు అందించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాము యాదవ్, న్యాయవాది మధుసూదన్‌రావు, వృద్ధాశ్రమం నిర్వాహకులు కృష్ణమోహన్, నాయకులు జమీల్‌అహ్మద్‌ఖాన్, శివకుమార్, విష్ణు, జావీద్ తదితరులు ఉన్నారు.

ఎంపీడీఓగా ఆంజనేయులు

తాడూరు: మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా ఆంజనేయులు శనివారం పదవి బాధ్యతలు చేపట్టారు. లింగాల ఎంపీడీఓగా విధులు నిర్వహించి మండలానికి బదిలీ అయ్యారు. గతంలో ఎంపీడీఓగా విధులు నిర్వహించిన జ్యోతిపరోసియా పదవీ విరమణ పొందారు.

మట్టి రోడ్డు ధ్వంసంపై పోలీసులకు ఫిర్యాదు

తిమ్మాజిపేట: మండలంలోని మన్యానాయక్ తండాకు వెళ్లేందుకు ఏర్పాటు చేసిన మట్టి రోడ్డును ఇద్దరు వ్యక్తులు జేసీబీతో తొలగించారు. దీంతో రాకపోకలకు ఇబ్బంది ఏర్పడడంతో తండావాసులు పోలీసులకు, తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. శనివారం ఎస్‌ఐ నరేందర్‌రెడ్డి, ఆర్‌ఐ రవిచంద్ర, పంచాయతీ కార్యదర్శి శంకర్ సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. రోడ్డు తొలగించిన వారితోను, తండాసులతో చర్చించారు. మట్టి వేసి రోడ్డు సరి చేస్తామని సదరు వ్యక్తులు అంగీకరించినట్లు అధికారులు తెలిపారు.

కల్వరాల నర్సరీకి కంచె ఏర్పాటు

వీపనగండ్ల: మండలంలోని కల్వరాల్ల గ్రామంలోని కోటగుట్ట దగ్గర ఉన్న నర్సరీకి ఆదివారం కంచెను ఏర్పాటు చేశారు. మొక్కల సంరక్షణ కోసం కంచెను ఏర్పాటు చేయడం పట్ల గ్రామంలోని రైతులు, ఉపాధి కూలీలు హర్షం వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీ ద్వారా ఏర్పాటు చేసి కంచె ఏర్పాటులో నాగర్‌కర్నూల్ జిల్లా పర్యాటక అధికారి నర్సింహ పలువురు రైతులు పాల్గొన్నారు.



ఘనంగా మహాపడిపూజ



పెంట్లవెల్లి: మండల కేంద్రంలో ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం అయ్యప్ప మహాపడిపూజను నిర్వహించారు. ఉదయం 9.30 గంటలకు గురుస్వామి రామచంద్రయ్య ఆధ్వర్యంలో వేదపండితుల మధ్య మహాపడిపూజ వజ్రోత్సవ కార్యక్రమాన్ని కొనసాగించారు. అయ్యప్ప విగ్రహానికి 108 కలశంలతో అభిషేకం చేశారు. భక్తులకు అన్నదానం చేశారు.

మున్సిపాలిటీ నుంచి చుక్కాయిపల్లిని తొలగించాలి

కొల్లాపూర్: కొల్లాపూర్ మున్సిపాలిటీ పరిధి నుంచి చుక్కాయిపల్లి గ్రామాన్ని తొలగించాలని బీఆర్‌ఎస్ ఎస్సీసెల్ విభాగం జిల్లా అధ్యక్షుడు దేవని కుమార్ మాదిగ డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చుక్కాయిపల్లి గ్రామాన్ని మున్సిపాలిటీలో విలీనం చేయడంతో పేదలు ఉపాధి పనులు, ఇతర సంక్షేమ పథకాలకు దూరమయ్యారన్నారు. పన్నుల భారం కూడా పెరిగిందన్నారు. గతంలో మంజూరైన నిధులను ఖర్చు చేయడంలో మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. సమావేశంలో రాము, వెంకటస్వామి తదితరులు ఉన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటాం



కల్వకుర్తిరూరల్: ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కడారి వెంకటయ్యతో పాటు అనారోగ్యంతో మృతిచెందిన హుస్సేన్ కుటుంబాలను శనివారం కాంగ్రెస్ పారటతఈ నాయకులు పరామర్శించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ఆశాదీప్‌రెడ్డి రూ.10 వేలు గ్రామ నాయకుడు రూ.5వేలు సమకూర్చారు. ఈ సందర్భంగా వెంకటయ్య కుటుంబానికి రూ.10 వేలతో పాటు 25 కేజీల బియ్యం, హుస్సేన్ కుటుంబానికి 5 వేల ఆర్థికసాయం అందించారు. మైనార్టీ సెల్ జిల్లా వైస్ చైర్మన్ నిజాముద్దీన్, యాదయ్య, భాస్కర్, సుధాకర్‌రెడ్డి, రామచంద్రయ్యగౌడ్, దస్తగిరి, రవి, రాంరెడ్డి తదితరులు ఉన్నారు.

కళాకారుల మండల కమిటీ ఎన్నిక

తెలకపల్లి: వచ్చే నెల 7న లక్ష డప్పులు, వెయ్యి గొంతులు అనే ప్రదర్శనలో భాగంగా డప్పు కళాకారుల మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం మండల కేంద్రంలోని యోగా భవనంలో సమావేశం నిర్వహించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఇన్‌చార్జ్ డప్పు స్వామి ఆధ్వర్యంలో మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల డప్పు కళాకారుల కమిటీ అధ్యక్షుడిగా కొమ్ము ఆనంద్, ఉపాధ్యక్షుడిగా రెడ్డపాకుల పరమేష్, శివాజీ, తదితరులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో డప్పు లక్ష్మన్, సుల్తాన్, శ్రావణ్‌కుమార్, శివ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా లూయిస్‌బ్రెయిలీ జయంతి



నాగర్‌కర్నూల్‌రూరల్: స్థానిక పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో లూయిస్‌బ్రెయిలీ జయంతి వేడుకలను దివ్యాంగుల సంఘం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కురుమయ్య మాట్లాడుతూ బ్రెయిలీ స్ఫూర్తితో సమస్యల సాధనకు పోరాటం చేద్దామని పిలుపునిచ్చారు. నాయకులు వర్ధం పర్వతాలు, అశోక్, నాయకులు ఉన్నారు.

విద్యుదాఘాతంతో ఆవు మృతి

వెల్దండ: మండలంలోని పోతేపల్లి గ్రామానికి చెందిన జబ్బు వెంకటేష్‌కు సంబంధించిన పాడి ఆవు వ్యవసాయ పొలంలో విద్యుదాఘాతంతో శనివారం మృతి చెందింది. ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఎర్త్ వైరుకు తగిలి అక్కడికక్కడే మృతిచెందినట్లు బాధిత రైతు తెలిపాడు. ఆవు విలువ రూ.80 వేలు ఉంటుందని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

పురస్కారానికి లెక్చరర్ ఎంపిక



కందనూలు: సావిత్రిబాయి పూలే రాష్ట్ర స్థాయి మహిళా పురస్కారానికి నాగర్‌కర్నూల్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఎకనామిక్స్ లెక్చరర్ షహజాది బేగం ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రాణి అధ్యాపకురాలిని శాలువాతో సత్కరించారు.

సోషల్ మీడియా పోస్టులపై ఫిర్యాదు

తిమ్మాజిపేట: మండలంలోని పోతిరెడ్డిపల్లిలో అలీబాబా సోషల్ మీడియా ద్వారా బీఆర్‌ఎస్ నాయకులపై అసభ్యకరమైన పోస్టులు పెట్టాడు. దీంతో బీఆర్‌ఎస్ నాయకులు తిరుపతయ్యగౌడ్, పరశురాములు, నాగయ్యగౌడ్, నాగేషులు శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ప్రధాని నరేంద్రమోదీ రైతు పక్షపాతి

కల్వకుర్తిరూరల్: ప్రధాని నరేంద్రమోదీ రైతుల పక్షపాతి అని బీజేపీ జిల్లా నాయకుడు నోముల రవి అన్నారు. శనివారం మండలంలోని ఎల్లికట్టలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధిని రూ.6వేల నుంచి రూ.10వేలు పెంచడం సంతోషకరమన్నారు. రైతుల సంక్షేమమే బీజేపీ ధ్యేయమన్నారు. కార్యక్రమంలో నాయకులు తిరుపతయ్య, బాలయ్య, మదనాచారి, మల్లేష్, మధుసూదన్‌రెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



పాలాభిషేకం చేస్తున్న ఎల్లికట్ట గ్రామస్తులు

పురాతన ఆలయాలను కాపాడుకుందాం



సందేశమిస్తున్న దేవనాథ జీయర్‌స్వామి

కందనూలు: పురాతన ఆలయాలను కాపాడుకుందామని త్రిదండీ దేవనాథ జీయర్‌స్వామి అన్నారు. శనివారం పురాతనమైన శ్రీపురం శ్రీరంగనాయకస్వామి ఆలయాన్ని స్వామిజీ సందర్శించారు. వికాస తరంగిణి ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ జిల్లాలో చేపట్టిన ఆలయాల సందర్శన కార్యక్రమంలో భాగంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవనాథ జీయర్ స్వామి మాట్లాడుతూ హైందవమతంలో దేవాలయాలకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. ఆలయంలో ఉత్తర ద్వార దర్శనం, గోదాదేవి కల్యాణ ఉత్సవాల కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త రంగాచార్యులు, ప్రధాన అర్చకులు వినోదాచార్యులు, కమిటీ సభ్యులు గంధం ప్రసాద్, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీఓ తనిఖీ

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని కొల్లాపూర్ ఆర్డీఓ బన్సీలాల్ శనివారం తనిఖీ చేశారు. రికార్డులను, రిజిస్ట్రేషన్ల వివరాలను తహసీల్దారు జేకే మోహన్‌ను అడిగి తెలుసుకున్నారు. కార్యాలయంలో ఫర్నీచర్ ఏర్పాటు చేయాలని సిబ్బంది ఆర్డీఓ దృష్టికి తీసుకెళ్లారు.

పౌష్టికాహారం సక్రమంగా అందించాలి



పాన్‌గల్: అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు, బాలింతలు, గర్భిణులకు అందించే పౌష్టికాహారం సక్రమంగా అందించాలని ఇన్‌చార్జి సీడీపీఓ బాలీశ్వరమ్మ అన్నారు. శనివారం మండల కేంద్రంలో అంగన్‌వాడీ కేంద్రాలను ఆమె సందర్శించి పలు రికార్డులు, అందుతున్న పౌష్టికాహారంను పరిశీలించారు. కేంద్రాలకు వచ్చే చిన్నారుల సంఖ్యను పెంచేలా చూడాలన్నారు. పౌష్టికాహారం పంపిణీ, చిన్నారుల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆమె అంగన్‌వాడీ కార్యకర్తలకు సూచించారు. పౌష్టికాహారం పంపిణీ, కేంద్రాల నిర్వహణ, వివరాల ఆన్‌లైన్ నమోదులో ఆలసత్వం వహించే అంగన్‌వాడీ కార్యకర్తలపై చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ షాహీన్‌బేగం, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

భూ నిర్వాసితుల ఖాతాల్లోకి నష్ట పరిహారం

బిజినేపల్లి: మండలంలోని మార్కండేయ ఎత్తిపోతల పథకంలో భాగంగా భూములు కోల్పోయిన భూనిర్వాసితుల ఖాతాల్లో డబ్బుల జమ అయ్యాయి. శనివారం నాగర్‌కర్నూల్‌లో ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డిని శాయిన్‌పల్లి మాజీ సర్పంచ్ అవంతి కలిశారు. దాదాపు రూ. 90 లక్షలు విడుదల చేయించిన ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే మార్కండేయ లిఫ్టును ప్రారంభించాలని విన్నవించారు. మస్కూరి శంకర్, గ్రామస్తులు ఉన్నారు.

షాదీముబారక్, కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



మన్ననూర్: స్థానిక ఓం చౌరస్తాలో షాదీముబారక్, కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు శనివారం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆదేశాల మేరకు మాజీ ఎంపీటీసీ రహీం, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ హన్మంత్‌రెడ్డిలు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు శివాజీ, శంకరయ్య, ఇస్మాయిల్, తిరుపతి, కృష్ణయ్య, రాజు, వెంకటయ్య, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

సర్వే పరిశీలన

తాడూరు: మండలంలోని పొల్మూరు, అల్లాపూర్, మేడిపూర్ గ్రామాల్లో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను శనివారం ఎంపీఓ బ్రహ్మచారి పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. సర్వే సిబ్బందికి తగు సూచనలు, సలహాలు ఇచ్చారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం

కల్వకుర్తిరూరల్: మండలంలోని మార్చాల గ్రామానికి చెందిన హుస్సేన్ అనారోగ్యంతో మృతి చెందాడు. శనివారం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సమకూర్చిన రూ.3 వేలు గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు తిరుపతి సమకూర్చిన రూ.2 వేలను గ్రామస్తులు బాధిత కుటుంబానికి అందజేశారు. మాజీ మార్కెట్ చైర్మన్ బాలయ్య, తలసాని కృష్ణారెడ్డి, వెంకట్‌రెడ్డి, మల్లేష్, శ్రీశైలం, లింగం, కిశోర్ పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి: తిర్మలాపూర్ గ్రామానికి చెందిన పద్మమ్మకు సంబంధించిన 18 గొర్రెపిల్లలను పది రోజుల కిందట ఊరకుక్కల దాడి చేసి చంపాయి. విషయం తెలుసుకున్న మాజీ ఎంపీపీ సూర్యప్రతాప్ గౌడ్ బాధితురాలికి రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు. మాజీ సర్పంచ్ సత్యం, శ్రీనివాసులు, నాగరాజు, దేవేందర్ పాల్గొన్నారు.

వెల్దండ: మండల కేంద్రానికి చెందిన బస్నమోని శ్రీను, కేస్లీతండాకు చెందిన మెగావత్ నర్సింగ్, కుప్పగండ్ల గ్రామానికి చెందిన కానుగుల కుమార్‌లు అనారోగ్యంతో మృతిచెందారు. ఆయా గ్రామాల్లో శనివారం మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ బాధిత కుటుంబాలను పరామర్శించారు. అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఒక్కో కుటుంబానికి రూ.5 వేల చొప్పున ఆర్థికసాయం అందజేశారు. అదేవిధంగా అనారోగ్యంతో బాధపడుతున్న మర్రిగుంతతండాకు చెందిన మాజీ సర్పంచ్ శ్రీనునాయక్‌ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట సింగిల్‌విండో డైరెక్టర్ శేఖర్‌ముదిరాజ్, భాస్కర్‌రావు, యాదగిరి, కొండల్ యాదవ్, నాగయ్య, శంకర్‌నాయక్, చంద్రమోహన్‌రెడ్డి, ప్రభాకర్, ప్రసాద్, నిరంజన్, శ్రీను, సత్యం, అశోక్, కృష్ణయ్య, ఉన్నారు.



వెల్దండలో బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

క్యాలెండర్, డైరీల ఆవిష్కరణ



కలెక్టరేట్‌లో క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ బదావత్ సంతోష్



అచ్చంపేటలో పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

నాగర్‌కర్నూల్: విద్యార్థులకు మెరుగైన విద్యాబోధనతో పాటు పాఠశాల స్థాయి నుంచే ప్రతి విద్యార్థికి సామాజిక బాధ్యత పెంచాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో పీఆర్టీయూటీఎస్ క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. జిల్లా అటవీ శాఖ అధికారి రోహిత్ గోపిడి, పీఆర్టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బల్మూరు రామచంద్రరావు, తుమ్మల సురేందర్ రెడ్డి, గౌరవ అధ్యక్షుడు సభావత్ బిచ్చ నాయక్, జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు దొడ్ల సత్యనారాయణ రెడ్డి, వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

ఉప్పునుంతల: మండలంలోని ఉప్పునుంతల, కాంసానిపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లతోపాటు ఆయా గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలల్లో శనివారం రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) క్యాలెండర్లు, డైరీలను సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయులకు క్యాలెండర్లను, డైరీలను పంపిణీ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎంఈఓ చంద్రశేఖర్, కాంప్లెక్స్ హెచ్‌ఎం శ్రీనివాస్‌రెడ్డి, ఎస్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త శ్రీధర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు పోశం సతీష్, కార్యదర్శి సత్యనారాయణ పాల్గొన్నారు.

పెంట్లవెల్లి: మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం టీఎస్‌యూటీఎఫ్ క్యాలెండర్, డైరీని ఎస్‌ఐ రామన్‌గౌడ్, మండల నోడల్ ఆఫీసర్ కురుమయ్యలు ఆవిష్కరించారు.

అచ్చంపేట రూరల్: పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పీఆర్టీయూ క్యాలెండర్లు, డైరీలను శనివారం పీఆర్టీయూ జిల్లా గౌరవ అధ్యక్షుడు సభావత్ బీచ్యానాయక్‌తో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆవిష్కరించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, మల్లికార్జున్, పురుషోత్తం, శ్యాంసుందర్‌గౌడ్, శ్రీనివాసులు, తాహెర్ పాషా, వెంకటేశ్వరరావు, తుకారం, హరిలాల్, వెంకటరాజు, చందూలాల్, సీతారాం, పూర్ణస్వామి, పాండుగౌడు, నరసింహారెడ్డి, లాల్ సింగ్, లక్ష్మణ్, నిరంజన్, అమీర్‌పాషా, శ్రీనివాసులు, శివప్రసాద్, జేత్య, లక్ష్మణ్ పాల్గొన్నారు.

లింగాల: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో యూటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం ఎంఈఓ బషీర్ అహ్మద్ యూటీఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. యూటీఎఫ్ మండల అధ్యక్షుడు నరసింహులు, ఉపాధ్యక్షులు కవితారాణి, ప్రధాన కార్యదర్శి బాలు అజయ్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

తాడూరు: మండల కేంద్రంలో శనివారం తాపస్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో డైరీలు ఆవిష్కరించారు. తాపస్ సంఘం నాయకులు కట్ట శ్రీనివాస్‌రెడ్డి, గోవిందరెడ్డి, మోహన్‌సాగర్, ప్రవీణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.